మీ గళం.. మా కలం...

నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దినపత్రికకు
తెలంగాణ రాష్ట్రం లోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 93474 45050

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :63 ఎడిటర్: గొడిశాల సోమయ్య మంగళవారం 30-07-2024 పేజీలు :4 వెల : 2రూ

తెలంగాణ ప్రస్తుత గవర్నర్ ను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి

నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్ జూలై 29, తెలంగాణ ప్రస్తుత గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిశారు. సోమవారం ఉదయం రాజ్‌భవన్‌కు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి ప్రస్తుత గవర్నర్ రాధాకృష్ణన్ ను శాలువాతో సన్మానించారు. అనంతరం కాసేపు ముచ్చటించారు. కాగా, తెలంగాణ సహా దేశంలోని వివిధ రాష్ట్రాలకు కొత్త గవర్నర్లు అపాయింట్ అయ్యారు. మరి కొందరికి స్థానచలనం కలిగింది. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ జాబితాలో కొందరు మాజీ కేంద్రమంత్రులు సైతం ఉన్నారు. తెలంగాణ నూతన గవర్నర్‌గా జిష్ణు దేవ్ వర్మ ఈనెల 31న తెలంగాణకు రానున్నారు. ఈయన బీజేపీ సీనియర్ నాయకుడు సొంత రాష్ట్రం త్రిపురకు రెండుసార్లు మంత్రిగా, ఉప ముఖ్యమంత్రిగా చేశారు. ప్రస్తుతం తెలంగాణ గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు.

30వేల మంది టీచర్లతో 2న సీఎం భేటీ..

నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్, జూలై 29 ఇటీవల పదోన్నతులు పొందిన దాదాపు 30 వేల మంది ఉపాధ్యాయులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగస్టు 2న సమావేశం కానున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు ఎల్బీ స్టేడియంలో ఆ సమావేశం జరగనుంది. అందుకు సంబం?ధించిన ఏర్పాట్లపై సంబంధిత ఉన్నతాధికారులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సోమవారం టెలి కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేనివిధంగా పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించామని, టీచర్ల సంఖ్యకు అనుగుణంగా సమావేశానికి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రెయిన్ ప్రూఫ్ టెంటు వేయాలని అధికారులను సూచించారు.

వాణిజ్య పన్నుల స్కామ్ సీఐడీ చేతికి..

నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్, జూలై 29 రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖలోని వస్తు సేవల పన్ను(జీఎస్టీ) కుంభకోణం కేసును ప్రభుత్వం సెంట్రల్ క్రైమ్ స్టేషన్(సీసీఎస) నుంచి నేర పరిశోధన విభాగం(సీఐడీ)కు బదలాయించింది. ఈ స్కామ్‌లో మరింత లోతుగా దర్యాప్తు చేయాలని ఆదేశించింది. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లోని సంస్థల

2లో

వడివడిగా వికారాబాద్-కృష్ణా రైల్వే లైన్



రూట్ మ్యాప్ పై రైల్వే అధికారులకు ముఖ్యమంత్రి సూచనలు

నమస్తే హైదరాబాద్ : దక్షిణ తెలంగాణలో మెరుగైన రవాణా వ్యవస్థ ఏర్పాటులో కీలకమైన 'వికారాబాద్-కృష్ణా రైల్వే లైన్' రూట్ మ్యాప్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రైల్వే శాఖ అధికారులకు సూచనలు చేశారు.

దక్షిణ మధ్య రైల్వే చీఫ్ ఇంజనీర్ సుబ్రహ్మణ్యన్ గారు, ఇతర అధికారులు సోమవారం సాయంత్రం అసెంబ్లీ విరామంలో సీఎం గారిని ఆయన కార్యాలయంలో కలిసి, వికారాబాద్-కృష్ణా రైల్వే లైన్ రూట్ మ్యాప్ ను ప్రెజెంట్ చేశారు.

వికారాబాద్, పరిగి, కొడంగల్, నారాయణపేట్, మక్తల్ మీదుగా మొత్తం 145 కిలోమీటర్ల మేర సుమారు రూ.3500 కోట్లతో ఈ రైల్వే లైన్ నిర్మించనున్నారు.

వికారాబాద్-కృష్ణా రైల్వే లైన్' ప్రణాళికల్ని వడివడిగా పూర్తిచేసి, పనులు చేపట్టే దిశగా రైల్వే శాఖకు సహకరించాలని ఆర్ అండ్ బీ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

ఈ సమావేశంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి గారు, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గారు, నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి గారు, రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిచందన గారు తదితరులు పాల్గొన్నారు.

రెండో విడత రుణ మాఫీ నేడు!

నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్, జులై 29 రెండో విడత రుణమాఫీకి ముహూర్తం ఖరారైంది. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు రెండో విడత రుణమాఫీ నగదు బదిలీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభిస్తారు. అసెంబ్లీ ఆవరణలోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అదే సమయంలో వివిధ జిల్లా కలెక్టరేట్లలో ఆ జిల్లా కలెక్టర్లు రైతులకు చెక్కులు పంపిణీ చేస్తారు. లక్షన్నర లోపు బకాయిలు ఉన్న సుమారు 7 లక్షల మంది రైతులకు మంగళవారం రూ.6,500 కోట్లు విడుదల చేయనున్నారు. లక్ష రూపాయల వరకు ఈ నెల 18 న రుణమాఫీ చేసిన ప్రభుత్వం... లక్షన్నర కేటగిరీలో ఉన్న రైతులకు ఈ నెలాఖరు లోపు రుణమాఫీ చేస్తామని అప్పుడే ప్రకటించింది. ఇందుకు అవసరమైన నిధుల సమీకరణ చేపట్టింది. ఈ నెల 15న జీవో నెంబరు- 567 జారీచేసే నాటికే రూ.10 వేల కోట్లు సర్దుబాటు చేసింది. తొలి విడతలో 11.50 లక్షల మంది రైతులకు రూ.6,099 కోట్లు విడుదల చేసింది. మిగిలిన ని?ధులకు తోడుగా ఈనెల 23 న రూ.3 వేల కోట్లు రిజర్వు బ్యాంకు నుంచి అప్పు తీసుకుంది. దీంతో ఖజానాలో రూ.7 వేల కోట్ల వరకు పోగయ్యాయి. రెండో విడతకు ఈ నిధులు సరిపోతాయనే ఉద్దేశంతో మంగళవారం పంపిణీకి శ్రీకారం చుడుతున్నారు. నేషనల్ ఇన్‌ఫర్మాటిక్ సెంటర్‌లో డేటా ప్రాసెసింగ్ సమాచారం ప్రకారం... లక్ష, లక్షన్నర మధ్య అప్పున్న రైతులు సుమారు 7 లక్షల మంది ఉన్నారు. వారికి రూ.6,500 కోట్లు సరిపోతాయని అంచనా వేశారు. రూ.6,500 కోట్లకు సంబంధించిన బిల్లులను సోమవారం సాయంత్రం ట్రెజరీకి సమర్పించారు. వ్యవసాయ శాఖ ప్రొసీడింగ్స్‌ను కూడా జారీ చేసింది. రైతులు, వారి ఖాతాలు, జమచేసే నిధుల వివరాలను ట్రెజరీకి అందజేసింది. మంగళవారం ఉదయానికి సర్వం సిద్ధం చేసి.. 11.45 నుంచి 12 గంటల మధ్య లాంఛనంగా నగదు బదిలీ ప్రారంభిస్తారు.

కొంతమంది రైతులను అసెంబ్లీకి పిలిపిస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి వారికి డమ్మీ చెక్కులు పంపిణీ చేస్తారు. అదే సమయంలో జిల్లా కేంద్రాల్లో ఉన్న కలెక్టర్ కార్యాలయాల్లో జిల్లా కలెక్టర్లు రైతులకు రుణమాఫీ చెక్కులను పంపిణీ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేస్తారు. మరోవైపు కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రుణమాఫీ లబ్ధిదారులు,

2లో

నమస్తే హైదరాబాద్ : పారిస్ ఒలింపిక్స్ 2024లో మన దేశం తరపున తొలి మెడల్ సాధించిన షూటర్ మను బాకర్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అభినందనలు తెలిపారు. మను విజయం అందరినీ గర్వపడేలా చేసిందని ఒక సందేశంలో సీఎం పేర్కొన్నారు. ఒలింపిక్స్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో 221.7 స్కోరుతో మను బాకర్ కాంస్య పతకం సాధించారు.

గద్దర్ అవార్డులపై సీఎం రేవంత్ కీలక ప్రకటన

నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్: గద్దర్ అవార్డుల అంశంపై సినీరంగ ప్రముఖులు ప్రతిపాదనలతో ముందుకు రావాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. నంది అవార్డులంతా గొప్పగా డిసెంబర్9వ తేదీన గద్దర్ అవార్డులు ఇస్తామని గతంలో ఈ వేదికగా ప్రకటించానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కానీ సినీరంగం నుంచి ఎలాంటి స్పందన రాలేదని చెప్పారు. సోమవారం నాడు రవీంద్ర భారతిలో విశ్వంభర డా.సి.నారాయణరెడ్డి జాతీయ సాహిత్య పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు ప్రముఖులు. హాజరయ్యారు.

ఇచ్చిన హామీల అమలెప్పుడు?

నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్, జూలై 29 : ఉద్యోగులు, నిరుద్యోగులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఎప్పుడు నెరవేరుస్తారని మాజీ మంత్రి హరీశ్ రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బడ్జెట్ పద్దులపై చర్చ

2లో

నేడే రెండో విడత రుణమాఫీ

రైతులు, పార్టీ కార్యకర్తలతో సంబరాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రెండో విడతలో అర్హులైన రైతుల జాబితాను మంగళవారం ఉదయమే వ్యవసాయ శాఖ వెల్లడించనుంది. మొదటి విడతలో రాష్ట్ర ప్రభుత్వం 11.50 లక్షల రైతులకు రూ. 6,099 కోట్లు విడుదల చేయగా... 11.32 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6,014 కోట్లు జమ అయ్యాయి. సాంకేతిక కారణాలతో 17,877 ఖాతాలకు చెందిన రూ.84.94 కోట్లు రైతుల ఖాతాల్లో జమ కాలేదు.

ఆర్‌బీఐ సూచించిన వివరాల మేరకు సాంకేతిక సమస్యలు సరిచేసి... ఆర్‌బీఐ నుంచి నిధులు వెనక్కిరాగానే తిరిగి ఆయా రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ప్రభుత్వం వెల్లడించింది. ఇక వాణిజ్య బ్యాంకులకు అనుసంధానంగా ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు(సీడెడ్ సొసైటీలకు) సంబంధించిన రైతుల రుణ ఖాతాలపై తనిఖీలు పూర్తి చేశారు. ఈ నిధులను కూడా రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. మంగళవారం తర్వాత రెండు విడతల్లో కలిపి 18.50 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.12,600కోట్లను రుణమాఫీ కింద జమచేసినట్లు అవుతుంది. మూడో విడతలో లక్షన్నర నుంచి రెండు లక్షల మధ్య అప్పున్న రైతులకు ఆగస్టు నెలలో రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి కల్వకుర్తి సభలో తాజాగా ప్రకటించారు. మూడో విడతలో రైతుల సంఖ్య, అవసరమయ్యే నిధులురెండో విడతకు రెట్టింపు ఉండే అవకాశాలున్నాయి.

వాణిజ్య పన్నుల స్కామ్ సీఐడీ చేతికి..

భాగస్వామ్యం ఉండడం, ఏకంగా రూ.1400 కోట్ల కుంభకోణం కావడంతో.. సీఐడీకి అప్పగించింది. ప్రాథమిక విచారణ మేరకు ఈ కేసులో మాజీ ప్రధాన కార్యదర్శి(సీఎస్) పాత్ర ఉన్నట్లు తేలడంతో.. సీఐడీ దర్యాప్తు పూర్తయితే.. ఆయన చుట్టూ ఉచ్చు బిగుసుకోవడం ఖాయమని తెలుస్తోంది. కుంభకోణం మొత్తం సోమేశ్‌కుమార్ కనుసన్నల్లోనే నడిచినట్లు ప్రభుత్వం భావిస్తోంది. ఆడిట్‌లోనే తేలిన స్కామ్ వస్తువులను భౌతికంగా సరఫరా చేయకపోయినా.. బోగస్ ఇన్వాయిసలను సృష్టించి, పెద్ద ఎత్తున ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్(ఐటీసీ)ను క్లెయిమ్ చేసినట్లు వాణిజ్య పన్నుల శాఖ గత ఏడాది చివర్లో నిర్వహించిన ఆడిట్‌లో గుర్తించింది.ఆ తర్వాత అంతర్గత విచారణ జరిపి, స్కామ్ నిజమేనని నిర్ధారించుకున్నాక.. వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ రవి కానూరి సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ మేరకు సోమేశ్‌కుమార్‌తో సహా వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్ ఎస్వీ కాశీవిశ్వేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ శివరామ్ ప్రసాద్, ఐఐటీ–హైదరాబాద్ అసిస్టెంట్ ప్రొఫెసర్ శోభన్‌బాబు, ప్లియాంటో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌పై సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ(ఐజీఎస్టీ)కి సంబంధించి రూ.1400 కోట్ల మేర ఐటీసీని క్లెయిమ్ చేసినట్లు, దీని వల్ల ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లినట్లు సీసీఎస్ పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. అయితే.. ఇది వందల కోట్ల వ్యవహారం కాదని, మొత్తం స్కామ్ రూ.వేల కోట్లలో ఉంటుందని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చింది. అందుకే సమగ్ర దర్యాప్తు కోసం సీఐడీకి అప్పగించింది.

ఇచ్చిన హామీల అమలెప్పుడు?

సందర్భంగా మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తామని, ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేస్తామని, రూ.4వేల నిరుద్యోగ భృతి ఇస్తామని మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చారని గుర్తు చేశారు. వాటిని ఎపుడు అమలు చేస్తారో చెప్పాలని నిలదీశారు. నియామకాలకు సంబంధించి గతంలో ఉన్న జీవో 55ను మార్చి, జీవో 29 తేవడంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు అన్యాయం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



నాగారం, నమస్తే హైదరాబాద్ : (జూలై 29) నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామానికి చెందిన రాపోలు లాలు ఇటీవలె అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం దశదినకర్మ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు ద్వారా మృతుని కుటుంబానికి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మృతుని కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడోజు ఆంజనేయులు ఆకుల సాయిలు గంట మహంకాళి పోతులూరి చారి తదితరులు పాల్గొన్నారు.

ఇటీవల ప్రమాదానికి గురైన వారిని పరామర్శించిన జంగా రాఘవరెడ్డి

నమస్తే హైదరాబాద్ హనుమకొండ ప్రతినిధి వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాజిపేట్ మండలం 47వ డివిజన్ కు చెందిన ఎండి ఇర్ఫాన్ బైక్ యాక్సిడెంట్ అయి రోహిణి హాస్పటల్ లో చికిత్స పొందుతుండగా రోహిణి హాస్పిటల్ కి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని డాక్టర్ తో మెరుగైన వైద్యం అందించాలని తెలియజేస్తున్న తెలంగాణ స్టేట్ ఆయిల్ ఆయిల్ పెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందేల విజయ్ కుమార్ కాసర్ల నాగేష్ గారు గంగుల రాజిరెడ్డి గారు సత్యవరం మధుకర్ గారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు మద్దెల శోభారాణి కృప వంశీ తదితరులు పాల్గొన్నారు

కాజీపేట శ్వేతార్కలో ఆడి కృత్తికోత్సవం

కావడి సేవతో శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి విశేష సంకల్ప పూజలు

నమస్తే హైదరాబాద్ హనుమకొండ ప్రతినిధి ఈ క్రోధినామ సంవత్సరమునకు రాజు కుజుడు శని మంత్రి. కుజునికి(అంగారకుడు) అధిపతి సుబ్రహ్మణ్యస్వామి. శత్రువులు తొలగాలన్న,సంతానము కావాలన్నా, వివాహం కావాలన్నా, సంఘంలో కీర్తి ప్రతిష్టలు పెరగాలన్న,ఆరోగ్యం బాగుండాలన్న, ఆర్థిక పరమైన కష్టాలు తొలగాలన్న,విదేశాయానం చేయాలన్న శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామిని పూజించాలి. 30వ తేదీ మంగళవారం ఆడి కృత్తిక మహెూత్సవము సందర్భంగా కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్కమూల గణపతి క్షేత్రంలో కొలువుదీరి ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు జరగనున్నాయి. ఇందులో ఉదయం 7 గంటలకు భక్తులచే కావడి సేవ నిర్వహించి అనంతరం స్వామివారికి పంచామృతాములతో విశేష ద్రవ్య కళాశాభిషేకములు జరుగును.. ఉదయం 10 గంటలకు సుబ్రహ్మణ్యేశ్వర మూల మంత్ర హవనము జరగనుంది అనంతరం పగలు ఒంటిగంటకు మహా అన్నదానం జరుగుతుంది. ఈ ఆలయంలో సంవత్సరంలో కేవలం 2 సార్లు(ఆడి కృతిక మరియు సుబ్రహ్మణ్య షష్టి రోజులలో) మాత్రమే కావడి ఉత్సవం జరుగు తుంది కావడి సేవలు పాల్గొనడం వలన సమస్తమైన కష్టాలు తొలుగుతాయని అనుకున్న కోరికలు శీఘ్రంగా నెరవేరుతాయని శాస్త్ర వచనం కావున భక్తులు కావలసిన అధిక సంఖ్యలో పాల్గొనగలరు.

ఎస్సారెస్పీ కాలువ నీటిని విడుదల చేయాలి

నాగారం, నమస్తే హైదరాబాద్ : (జూలై 29) రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఆర్ ఎస్పీ కాలువకు నీటిని విడుదల చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కడియం కుమార్ డిమాండ్ చేశారు.సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు నార్లు పోసుకొని నెల రోజుల దాటిన సకాలంలో వర్షాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. ఎస్ ఆర్ ఎస్ పి కాల్వ ద్వారా సాగు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో కందే భిక్షం గుండెపూరి వెంకటేశ్వర్లు అంజయ్య రాములు ఎల్లయ్య మారయ్య స్వరూప పద్మ తదితరులు పాల్గొన్నారు.

సిఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ

కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్) :కూకట్పల్లి నియోజక వర్గం కె పి హెచ్ బి కాలనీ నివాసి శ్రీ కొత్తగొల్ల రమేష్ 36. %వా/శీ% నాగయ్య కిడ్నీ స్టోన్ సర్జరీ ఏంగిల్ విల్స్ హాస్పిటల్స్ మూసాపేట్ లో మరియు కూకట్పల్లి నియోజక వర్గం కూకట్పల్లి డివిజన్ నివాసి శ్రీ వేశ్నో సోహాన్ దాస్(74) %వా/శీ% బంజీ దాస్ పక్షవాతం రావడో వలన కూకట్పల్లి లోని రాందేవ్ హాస్పిటల్ లో చికిత్స చేయించుకున్నారు చికిత్స అనంతరం కొత్తగొల్ల రమేష్ మరియు సొహాన్ దాస్ కుమారుడు రాము కూకట్పల్లి లోని గొట్టుముక్కల వెంకటేశ్వర రావు జి వి ఆర్ కార్యాలయానికి రావడం జరిగింది.. వారికి కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి జి వి ఆర్ దరకాస్తు చెపించడం జరిగింది.బండి రమేష్ సహకారంతో కొత్తగొల్ల రమేష్ కు 30,000 రూపాయలు మరియు సోహన్ దాస్ కు 12,000 రూపాయలు మంజూరు అయ్యాయి. సంబంధిత చెక్కును జి వి ఆర్ కార్యాలయం లో బండి రమేష్ కొత్తగోల్ల రమేష్ మరియు వేశ్నో రాము కు చెక్కులు అందజేయడం జరిగింది..ఈ కార్యక్రమం లో కూకట్పల్లి హౌసింగ్ బోర్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్, కూకట్పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేకల రమేష్, ఫణి కుమార్, వాసు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రి , బండి రమేష్ మరియు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు కృతజ్ఞతలు తెలియజేశారు.

పదోన్నతి, బదిలీపై వెళ్తున్న పోలీస్ సిబ్బందికి సన్మానం

నమస్తే హైదరాబాద్ (పాలకుర్తి ప్రతినిధి): పాలకుర్తి మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో గత కొన్ని సంవత్సరాలుగా విధి నిర్వహణలో భాగంగా కానిస్టేబుల్ గా ఎన్నో విశిష్ట సేవలు అందించి ప్రజలకు ఆపద వచ్చిందంటే తక్షణమే వాలిపోయి వారి సమస్యలను పరిష్కారం చేసి ఉన్నత అధికారుల, ప్రజలను మన్ననలు పొంది ఎన్నో ప్రశంస పత్రాలు అవార్డులు పొంది పదోన్నతి పై వెళుతున్న సిబ్బంది హెడ్ కానిస్టేబుల్స్ శ్రీనివాస్,యకాంబరం, మరియు కానిస్టేబుళ్లు డి శ్రీనివాస్, భాస్కర్, రాజేందర్, శివకుమార్ ,శ్రావణ్ నాయక్, సోమేశ్వర్,లను స్థానిక పోలీస్ స్టేషన్లో శాలువాలతో పుష్పగుచ్చాలు అందించి ఘనంగా సన్మాన నిర్వహించిన ఎస్సైలు సాయి ప్రసన్నకుమార్ లింగారెడ్డి. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది నరేష్, ప్రశాంతి, యాకన్న,

రాజ్ కుమార్, కుమారస్వామి తదితరులు కానిస్టేబుల్ పాల్గొన్నారు

సేవ కార్యక్రమాలతో వచ్చే సంతృప్తి వెలకట్టలేనిది

- లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ కుందూరు రాజేందర్ రెడ్డి
- నూతన అధ్యక్షుడిగా మాచర్ల పుల్లయ్య
- నూతన కార్యదర్శిగా మహేందర్, కోశాధికారిగా పబ్బ సంతోష్

నమస్తే హైదరాబాద్ (పాలకుర్తి ప్రతినిధి): అవసరార్థులను ఆదుకునే సంస్థ లయన్స్ సంస్థ అని, అలాగే లైన్స్ సంస్థలు సభ్యులుగా చేరి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం వలన వచ్చే సంతృప్తి వెలకట్టలేదని లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ కుందూరు రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి పాలకుర్తి మండల కేంద్రంలోని సోమేశ్వర ఫంక్షన్ హాల్ లో క్లబ్ అధ్యక్షుడు వీరమనేని సోమేశ్వరరావు అధ్యక్షతన జరిగిన లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి 24 కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, తదుపరి నూతన కార్యవర్గ అధ్యక్షునిగా మాచర్ల పుల్లయ్య,కార్యదర్శి గా చిదురాలమహేందర్,కోశాధికారి గా పబ్బ సంతోష్ కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాచర్ల పుల్లయ్య మాట్లాడుతూ సమాజంలో ఉన్న పేదరికాన్ని రూపుమాపడానికి లయన్స్ సభ్యులు అందరూ చేయూతనివ్వాలని కోరారు. అనంతరం విశిష్ట అతిథులుగా పాల్గొన్న డాక్టర్ డి లవ కుమార్ రెడ్డి, తమ్మెర లక్ష్మీనరసింహారావు లు మాట్లాడుతూ నూతన కార్యవర్గానికి అభినందనలు తెలుపుచూ క్లబ్ జిల్లా సేవా కార్యక్రమాల్లో ముందంజలో ఉండాలని అన్నారు. జిల్లాలోనే లయన్స్ క్లబ్ పాలకుర్తి సీనియర్ క్లబ్ అని వారన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ జిల్లా కార్యదర్శి హబీబ్, రీజియన్ చైర్మన్ కల్వల భాస్కర్ రెడ్డి, జోన్ చైర్మన్ బజ్జురి వేణుగోపాల్, ఎర్రబెల్లి రాఘవ రావు, మంద బుచ్చి రెడ్డి, పల్లెపాటి జైపాల్ రావు,రాపాక విజయ్, జోడు యాకన్న,వర్రె వెంకన్న, శీల చంద్రశేఖర్,పోగు శ్రీనివాస్,నంగునూరి రవీందర్, అల్లాడి వెంకన్న, చారగొండ్ల ప్రసాద్, నాగమళ్ళ సోమేశ్వర్,పన్నీరు సారంగపణి,గజ్జి సంతోష్ కుమార్,,రాపాక రమేష్,వీరమనేని వెంకటేశ్వర్ రావు, అబ్బాస్ అలీ, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

అంబటి రాంరెడ్డినీ పరామర్శించిన నల్ల శ్రీరాములు

దేవరుప్పుల(నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు హనుమండ్ల యశస్విని రెడ్డి మరియు ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాలు మేరకు. అప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు అంబటి రాంరెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురికగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు . ఈ కార్యక్రమంలోని . అప్పిరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు కూకట్ల కొమురయ్య, మాలతి,జిల్లా నాయకులు ధర్మారెడ్డి,తోటకూరి పాండు,బొనగిరి యాకస్వామి, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇనుముల నాగరాజు, బీసీ సెల్ అధ్యక్షులు గణేష్, దవెరా అనిల్, రెడ్డి రాజుల రమేష్,పులిగిల్ల వెంకన్న,గుగులోత్ రాజేందర్, నిఖిల్,లోడంగి అశోక్, పులిగిల్ల మల్లయ్య,కాంటూరు రాంబాబు నర్సింగరావు,బషీపల్లి మల్లయ్య, అఖిల్, ప్రదీప్, బానోత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు

సమాజంలో ఎవరు కూడా ఒకరి కంటే ఎక్కువ కాదు ఒకరి కంటే తక్కువ కాదు..

అనే భావనతో అందరికి ఓటు హక్కు కల్పించిన ఘనత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ ది.

ఎస్. సైదులు (ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఘట్కేసర్ పి ఎస్)

ఘట్కేసర్ (నమస్తే హైదరాబాద్) :ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలు తీసుకెళ్లడానికి 172వ వారం నిత్య పూలమాల కార్యక్రమం నిర్వహించబడింది. ఈ రోజు ముఖ్యఅతిథిగా ఎస్. సైదులు (ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఘట్కేసర్ పి ఎస్) విచ్చేసి అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. సైదులు మాట్లాడుతూ డా.బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచ దేశాల్లో చదివిన మేధావి, అంటరానితనం, అస్పృశ్యత నిర్మూలనకు అయన జీవితాంతం పోరాటం చేసారు.. ఈరోజు భారతదేశం ప్రపంచంలోనే అత్యంత ప్రజాస్వామిక దేశంగా పేరు తెచ్చుకుంది అంటే అది డా.బాబాసాహెబ్ అంబెద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే. సమాజంలో ఎవరు కూడా ఒకరి కంటే ఎక్కువ కాదు, ఒకరి కంటే తక్కువ కాదు అనే భావనతో అందరికి ఓటు హక్కు కల్పించిన ఘనత అంబెద్కర్ ది. అంబేద్కర్ మహిళలు కోసం జీవితాంతం పోరాటం చేసారు. అంబెద్కర్ భారత దేశంలో సబ్బండ వర్గాల నాయకుడు అని తెలిపారు. అందరూ కూడా అంబెద్కర్ ఆలోచన విధానాన్ని అనుసరించాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మేకల దాస్ (కన్వీనర్, ఎస్సి సెల్, కాంగ్రెస్ పార్టీ, మేడ్చల్ మల్కాజిగిరి), సంజీవ గౌడ్, ఆమడ బాల్రాజ్, బండారి రాందాస్, కే.నర్సింగ్ రావు, ఇరిటం శ్రీనివాస్(ప్రధాన కార్యదర్శి, అంబెద్కర్ యువజన సంగం), మీసాల రాజేష్ కుమార్(అద్యేక్షులు, ఎస్సి సెల్, బిఆర్ఎస్ పార్టీ- పోచారం మున్సిపాలిటీ), మేకలా నర్సింగ్ రావు, కె.సత్యం, ఎ.రామకృష్ణ, పి.నారాయణ, మహేష్ (కానిస్టేబుల్), కె.నర్సింగ్ రావు, వై.వెంకటేశ్వర్లు, సి.సుధాకర్, జి.అంజయ్య, ఎ.రామకృష్ణ, రూపేష్ కుమార్, ఎస్.కృష్ణం రాజు, సి.ఆనంద్, డి.శ్రీనాథ్, సి.నిఖిల్, సి.ఉపేందర్, ఈ.విష్ణు, జి.సచిన్, డి.భరత్, జి.ప్రవీణ్, జె.అఖిల్, జే.సాయి చరణ్, బి.వివేక్ తదితరులు పాల్గొన్నారు.

అమాలి చింత పరశురాములను పరామర్శించన గొడిశాల శ్రీను

దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలంలోని కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన అమాలి చింతపరిశురాములు కు గత కొన్ని రోజుల క్రితం యాక్సిడెంట్లో కాలు విరిగింది విషయం తెలుసుకున్న మండల అమాలి సంఘం అధ్యక్షుడు గొడిశాల శ్రీనివాస్ సోమవారం వారి ఇంటి దగ్గరికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలోని .కారు పోతుల శ్రీను. ఉప్పుల అంజయ్య, చిట్టబోయిన రమేష్, చెన్నయ్య, సోమేశ్ ,తదితరులు పాల్గొన్నారు.

రాజ్యమేలుతున్న అశాంతి-అభద్రత

నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్, జూలై 29 : రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపు తప్పుతున్నాయని, ప్రభుత్వ పర్యవేక్షణ లోపం వల్లే గ్యాంగ్ రేప్‌లు, హత్యలు పెరిగిపోతున్నాయని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం అసెంబ్లీలో ఆమె మాట్లాడుతూ 'తెలంగాణ పోలీసులకు దేశంలో ప్రత్యేక గుర్తింపు ఉంది. దేశంలో నంబర్ 1 పోలీసులు ఎవరంటే తెలంగాణ అంటారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావాలంటే పోలీస్ వ్యవస్థ పటిష్టంగా ఉండాలని నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ భావించారు. పోలీస్‌లపై ఒత్తిడి ఉండొద్దన్న ఉద్దేశంతో 7 పోలీస్ కమిషనరేట్లను ఏర్పాటు చేశారు. పోలీస్ సబ్ డివిజన్లను 139 నుంచి 164కి పెంచారు. పోలీస్ స్టేషన్ల సంఖ్య పెంచారు.

ఊపిరి ఉన్నంతవరకు ప్రజా సేవకై పాటుపడుతా

-ప్రజా సమస్యలపై ప్రతిపక్షమై గళం ఎత్తాలి
-మాజీ మంత్రి ఎర్రబెల్లి

నమస్తే హైదరాబాద్ (పాలకుర్తి ప్రతినిధి):పాలకుర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన,రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మాజీ మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ..సాధ్యం కానీ హామీలతో గారడి చేసి గద్దెకింది కాంగ్రెస్ ప్రభుత్వం,6 గ్యారంటీలతో ఒక ఫెయిల్యూర్ ప్రభుత్వంగా మిగిలిపోతుంది. ఈ మోసపూరిత హామీలను ప్రజల్లోకి బలంగా తీసుకు వెళ్లేందుకు ప్రతి గ్రామం నుండి ఒక బలమైన కార్యకర్తలను తయారు చేసుకోవాల్సిన అవసరం ఉంది.

ప్రతి ఒక్క కార్యకర్త కలసికట్టుగా పనిచేసి పార్టీకి పూర్వ వైభవం తెచ్చేలా కష్టపడాల్సిన అవసరం ఉంది. సోషల్ మీడియాలో నాపై వస్తున్నటువంటి పార్టీ మార్పుపై పుకార్లను మీరెవరు నమ్మకండి.

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి అన్ని విధాలు,అండగాఉంటా,గెలిపించుకుంటా,కష్టపడే ప్రతి కార్యకర్తని కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత నాది,త్వరలోనే గ్రామ గ్రామాన రివ్యూ మీటింగ్ లు పెట్టి కష్టపడే ప్రతి కార్యకర్తకి తగిన గుర్తింపు ఇస్తూ పార్టీ బలోపేతానికి భవిష్యత్ ప్రణాళికలను రూపొందించుకుందాం. సోషల్ మీడియా పరంగా ప్రతి ఒక్కరూ ముందు ఉండాలి సోషల్ మీడియ ధ్వారా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసినటువంటి మోసపూరిత హామీలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్తూ ఉండాలి అని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి మాజీ ప్రజాప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు అభిమానులు యువజన సోషల్ మీడియా, మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రుద్ర అనాథ శరణాలయంలోని ఘనంగా పుట్టినరోజు వేడుకలు

దేవరుప్పుల(నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన బట్ట సైదులు వారి సతీమణి భవాని కొడుకు సహాని పుట్టినరోజు సందర్భంగా. సోమవారం సీతారాంపురం గ్రామంలోని ప్రేమ సదానందం అనాథ రుద్ర శరణాలయంలోని అనాధలకు శాలువా కప్పి అరటి పండ్లు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా. బట్ట సైదులు వారి సతీమణి భవాని మాట్లాడుతూ. మా కొడుకు సహాని మొదటి సంవత్సరం సందర్భంగా. అనాధ ఆశ్రమంలో అనాధలకు అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోని. బట్ట సందీప్ వారి సతీమణి ప్రియాంక. బట్ట ప్రవీణ్ . బట్ట కమలమ్మ. బట్ట అబ్బయ్య. ఈ కార్యక్రమంలో .తదితరులు. పాల్గొన్నారు

మాదిగ జర్నలిస్ట్ ఫోరం జిల్లా కోశాధికారిగా భాషిపాక ఎల్లేష్ ఏకగ్రీవంగా ఎన్నిక

దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) బతుకమ్మకుంట సమీపంలోని వైఎస్ఎస్ఆర్ భవన్ లో సోమవారం మాదిగ జర్నలిస్ట్ ఫోరం (ఎమ్.జే.ఎఫ్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గాదె రమేష్ మాదిగ ఆదేశాల మేరకు జిల్లా కన్వీనర్ కాసాని ఉపేందర్ మాదిగ ఆధ్వర్యంలో జిల్లాలోని మాదిగ జర్నలిస్టుల సమావేశం ఏర్పాటు చేసి జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అందులో భాగంగా దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన జర్నలిస్ట్ సూర్య దినపత్రిక రిపోర్టర్ భాషిపాక ఎల్లేష్ ను ఎమ్.జే.ఎఫ్ జనగామ జిల్లా కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని మాదిగ జర్నలిస్టుల హక్కుల సాధన కొరకు పోరాడుతామన్నారు. మాదిగ జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. మాదిగ జర్నలిస్టులకు ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందించి, వారి అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు మాదిగ జర్నలిస్టులకు అందే విధంగా కృషి చేయాలన్నారు. జర్నలిస్టుల పై దాడులు చేసే దుండగులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్.జే.ఎఫ్ జాతీయ ఇంచార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, ఉమ్మడి వరంగల్ జిల్లా బాధ్యులు కుమార్, నూతన అధ్యక్షులు రవి ఉపాధ్యక్షులు ఎడవల్లి సోమన్న ప్రధాన కార్యదర్శి ఆశిష్ సహాయ కార్యదర్శులు గుగ్గిళ్ళ అశోక్ బండిపెల్లి మధు తదితరులు పాల్గొన్నారు.

సినిమా

Beyoung.in
Source: Pinterest

కత్తి దూస్తోన్న ఈ కుందనపు బొమ్మను గుర్తు పట్టారా?

టాలీవుడ్ హీరో మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతోన్న చిత్రం కన్నప్ప. ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వంలో రానున్న ఈ క్రేజీ ప్రాజెక్టులో వివిధ భాషలకు చెందిన స్టార్ యాక్టర్స్ నటించనున్నారు.ప్రభాస్, అక్షయ్ కుమార్, శరత్ కుమార్, డా.మోహన్ బాబు, మోహన్ లాల్, బ్రహ్మానందం తదితర సినీ దిగ్గజాలు ఈ సినిమాలో పాలు పంచుకోనున్నారు.ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజైన పోస్టర్స్, టీజర్ కు అభిమానుల నుంచి అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. ఈ మూవీ షూటింగ్ ఎక్కువగా న్యూజిలాండ్‌లోని అద్భుతమైన లోకేషన్స్‌లో చిత్రీకరించారు. తాజాగా కన్నప్ప సినిమాలో మరో సీనియర్ హీరోయిన్ ఒక కీలక పాత్రలో నటిస్తున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. అంతే కాదు ఆమె ఫస్ట్ లుక్ ని కూడా రిలీజ్ చేశారు. ఆమె మరెవరో కాదు అలనాటి హీరోయిన్ మధుబాల. గతంలో ఎన్నో మరపురాని చిత్రాల్లో ఆమె హీరోయిన్ గా అలరించింది. మణిరత్నం తెరకెక్కించిన రోజా లాంటి కల్ట్ క్లాసిక్ చిత్రంతో మధుబాల చాలా పాపులర్ అయింది. తెలుగుతో పాటు హిందీ , తమిలం, మలయాళం, కన్నడ భాషల్లో నటించి ఆడియెన్స్ ఆదరాభిమానాలు సొంతం చేసుకుందీ అందాల తార. తెలుగులో అల్లరి ప్రియుడు, చిలక్కొట్టుడు, ఆవేశం, గణష్ తదితర సినిమాల్లో నటించింది మధుబాల.అయితే పెళ్లి తర్వాత చాలా గ్యాప్ తీసుకున్న మధుబాల ఇటీవలే సెకెండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసింది. ప్రేమదేశం, శాకుంతలం, ఈగల్ తదిర సినిమాల్లో ఆమె కీలక పాత్రలు పోషించారు. ఇప్పుడు మంచు విష్ణు హీరోగా చేస్తోన్న కన్నప్పలోనూ కీ రోల్ చేస్తోంది. ఇందులో పన్నగ అనే పాత్రలో వీర నారిగా నటిస్తుంది మధు బాల. తాజాగా సినిమాలో ఆమె లుక్ కు సంబంధించి ఒక కొత్త పోస్టర్ ను రిలీజ్ చేశారు మేకర్స్. ఇందులో కత్తి పట్టుకుని ఉగ్రరూపంలో కనిపించింది సీనియర్ నటీమణి. ప్రస్తుతం మధు బాల లుక్ కు సంబంధించిన ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో తెగ వైరలువున్నాయి.

రక్తం పెరగడానికి ట్యాబ్లెట్స్ వాడుతున్నారా.?



ఇటీవల రక్త హీనత సమస్యతో చాలా మంది బాధపడుతున్నారు. మారుతోన్న జీవన విధానం, తీసుకుంటున్న ఆహారంలో మార్పుల కారణంగా రక్త హీనత సమస్య చాలా మందిని వేధిస్తోంది. అయితే రక్త హీనత మరెన్నో ఇతర ఆరోగ్య సమస్యలకు కారణమవుతుందని మీకు తెలుసా.? శరీరంలో సరిపడ రక్తం లేకపోతే తీవ్ర సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. అందుకే వెంటనే వైద్యులను సంప్రదించాలని నిపుణులు సూచిస్తుంటారు.అయితే రక్త హీనత ఉన్న వాళ్లు వైద్యుల సూచించే మందులను వాడడం ఎంత ముఖ్యమో తీసుకునే ఆహార నియమావళిని మార్చడం కూడా అంతే ముఖ్యం. ఎందుకంటే సహజంగా రక్తాన్ని పెంపొందించుకోవడమే ఉత్తమమని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా తీసుకునే ఆహారంలో కొన్ని రకాల పదార్థాలను చేర్చుకోవాలని చెబుతున్నారు. ఇంతకీ సహజంగా రక్తాన్ని ఎలా పెంపొదించుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం.. రక్తహీనత సమస్య ఉన్న వారు ఐరన్ అధికంగా ఉండే ఫుడ్‌ను తీసుకోవాలి. ముఖ్యంగా తీసుకునే ఆహారంలో బచ్చలికూర, కాయధాన్యాలు, బీన్స్, టోఫు, లీన్ మాంసం, పౌల్ట్రీ, చేపలు, తృణధాన్యాలు వంటివి ఉండేలా చూసుకోవాలి. అలాగే సిట్రస్ జాతికి చెందిన పండ్లను కచ్చితంగా తీసుకోవాలి. వీటితో పాటు.. క్యాప్సికం, టొమాటో వంటి వాటిని క్రమంతప్పకుండా తీసుకోవాలి. ఇక గుడ్లు, పాల ఉత్పత్తులు, చేపలు, వంటి వాటిని డైట్‌లో భాగం చేసుకంటే విటమిన్ బీ12 పుష్కలంగా లభిస్తుంది.రక్త హీనతనతో బాధపడే వారు దానిమ్మ రసాన్ని తీసుకోవాలి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ శరీరంలో రక్త కొరతను భర్తీ చేస్తాయి. క్రమం తప్పకుండా దానిమ్మ రసం తాగడం వల్ల ఎర్ర రక్తకణాలు ఉత్పత్తి అవుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. దీని వల్ల రక్త ప్రసరణ బాగా జరుగుతుంది. అలాగే బీట్‌రూట్‌లో ఐరన్, ఫోలేట్, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి హిమోగ్లోబిన్ లోపాన్ని అధిగమించడంలో ఉపయోగపడతాయి. ఇక శరీరం నిత్యం హైడ్రేట్‌గా ఉండేలా చూసుకోవాలి ఇందుకోసం సరిపడా నీరు తాగాలి.

గొంతు నొప్పికి సింపుల్ హోం రెమెడీస్

చలికాలం, వర్షాకాలం వచ్చిందంటే చాలు చాలా మంది జ్వరం, జలుబు వంటి రకరకాల వ్యాధుల బారిన పడుతున్నారు. దానితో పాటు ఫ్లూ, జలుబు మన గొంతును ప్రభావితం చేస్తుంది. అంటు వ్యాధి దాడి పెరిగినప్పుడు, గొంతు దృఢత్వం, బొంగురుపోవడం, గొంతు నొప్పి, ఇతర సమస్యలు ఏర్పడతాయి. సహజ నివారణలతో దీన్ని ఎలా పరిష్కరించాలో ఇక్కడ తెలుసుకోండి. సైనస్ ఇన్ఫెక్షన్స్ వంటి వివిధ పర్యావరణ కాలుష్య కారకాల వల్ల గొంతు సంబంధిత సమస్యలు మనల్ని మరింత ఎక్కువగా ప్రభావితం చేస్తున్నాయి. అటువంటి సమయాల్లో, గొంతు నొప్పి మరియు బొంగురుపోవడం తరచుగా సంభవిస్తుంది. బొంగురుపోవడం ఉన్నవారు వేడి నీళ్లలో ఉప్పు కలిపి పుక్కిలిస్తే గొంతు బొంగురు పోతుంది. అలాగే ఏలకులు, తేనె కలిపిన పాలను తింటే గొంతు బొంగురుపోతుంది.గొంతు మంట:ఫ్లూ, జలుబు వంటి సమయాల్లో, గొంతు నొప్పి చాలా సాధారణం మరియు కొంతమందికి మాట్లాడలేరు. జలుబు, దగ్గు వంటి అంటు వ్యాధుల వల్ల గొంతు నొప్పి వస్తుంది. గొంతు నొప్పి తేలికపాటి చికాకుతో తీవ్రమైతే, వేప ఆకులను వేడి నీళ్లలో ఉడికించి తాగితే గొంతు నొప్పి త్వరగా నయమవుతుంది. మంటలో బాగా కాల్చిన లవంగాలను తింటే గొంతు నొప్పి క్రమంగా తగ్గుతుంది. గొంతు నొప్పి పెరిగితే వెంటనే వైద్యులను సంప్రదించి మందులు వాడడం మంచిది.

(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సలహాలు,సూచనల మేరకు అందించడం జరిగింది. ఏవైనా సందేహాలు ఉంటే నిపుణులను సంప్రదించాలని సూచిస్తున్నాము.)

అధిక ఒత్తిడితో ఇబ్బంది పడుతున్నారా?

జీవనశైలిలో మార్పులొస్తున్నాయి. ఇప్పుడున్న రోజుల్లో అనారోగ్యం బారిన పడేవారి సంఖ్య పెరిగిపోతోంది. అందుకు కారణాలు లేకపోలేదు. జీవనశైలి (%ాఱటవర్‌ఎశ్రీవ%) లో మార్పులు, తినే ఆహారం, మానసిక ఆందోళన, ఆర్థిక ఇబ్బందులు ఇలా తదితర కారణాల వల్ల మనిషి అనారోగ్యానికి గురవుతున్నాడు. ఇక మానసిక ఒత్తిళ్లు తదితర కారణాల వల్ల ఎందరో ఆత్మహత్యలకు పాల్పడుతూ తమ విలువైన జీవితాన్ని పోగొట్టుకుంటున్నారు. కానీ ఆత్మహత్య చేసుకుంటే సమస్యకు పరిష్కారం కాదని మానసిక నిపుణులు చెబుతున్నా.. కొందరు ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారు.ఎన్నో రకాల కారణాలు వెంటాడుతూ ఆత్మహత్యకు కారణమవుతున్నాయి. అంతేకాదు మానసిక ఒత్తిళ్లు కూడా ఒక కారణంగా చెప్పవచ్చు. ఇక కరోనా మహమ్మారి కారణంగా ఆర్థికంగా ఇబ్బందులు పడటం, ఇప్పుడున్న పరిస్థితులను జయించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇక ఆర్థికంగా, మానసికంగా తీవ్రమైన ఒత్తిళ్లకు లోనవుతున్నారు. అయితే మానసిక ఒత్తిళ్ల నుంచి గట్టెక్కాలంటే కొన్ని చిట్కాలు పాటించాలని మానసిక వైద్య నిపుణులు చెబుతున్నారు.

పదేపదే ఆలోచించవద్దు:కొన్ని కొన్ని విషయాలను పదే పదే ఆలోచించడం వల్ల అధిక ఒత్తిడికి గురై లేనిపోని ఆలోచనలు వచ్చే అవకాశాలుంటాయి. వరుసగా పనులు చేస్తుంటే ఒత్తిడికి గురవుతుంటారు. మధ్య మధ్యలో కాస్త విరామం తీసుకుంటూ ఉండాలి. అలాగే ఎక్కువగా ఇబ్బంది పెట్టే విషయాలను సైతం చూడడం, వినడం కాని చేయవద్దు. ప్రతి చిన్న విషయాన్ని ఎక్కువగా ఆలోచించడం వల్ల కూడా మానసికంగా బాగా కుంగిపోతాము. దీంతో ఆనారోగ్య సమస్యలు దరి చేరుతాయి. ఇలా అధిక ఒత్తిడి పెరిగిపోవడం వల్ల ఆరోగ్యం బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

టెన్షన్‌కు మంచి ఆహారం..:

అధిక టెన్షన్‌కు గురవుతున్న సమయంలో మంచి ఆహారం కూడా ఎంతో ఉపయోగపడుతుందని మానసిక నిపుణులు చెబుతున్నారు. బలమైన ఆహారం తీసుకోవడం వల్ల మెదడు చురుకుగా మారి ఎలాంటి చెడు ఆలోచనలు రాకుండా ఉండేందుకు ఉపయోగపడుతుంది. శరీరం మొత్తం యాక్టివ్ అవుతుంది. విటమిన్స్, మినరల్స్, మంచి పోషకాలు ఉండే ఆహారం తీసుకోవాలి.

ఒంటరితనం వద్దు..:

ఎప్పుడు ఒంటరిగా ఉండకూడదు. ఒంటరిగా ఉండే సమయంలో వీలైనప్పుడు అందరితో కలిసిపోయేలా ఉండాలి. స్నేహితులతో మాట్లాడుతుండాలి. ఏవైనా సమస్యలుంటే వారితో షేర్ చేసుకుంటే కొంత కొంత ఒత్తిడి అనేది దూరమవుతుంది. చీకటిలో ఉండకుండా ఫ్రీగా ఉండటం అలవాటు చేసుకోవాలి. అంతేకాకుండా నిద్రలేమి సమస్య కూడా ఆరోగ్యానికి గురి చేస్తుంది.

ఒత్తిడికి అనేక కారణాల్లో నిద్రలేమి:

చాలా మంది రోజూకు నాలుగైదు గంటలు మాత్రమే పడుకుంటారు. మనం ప్రతి రోజు కనీసం ఆరు గంటలైన నిద్రించాలని నిపుణులు చెబుతున్నారు. విశ్రాంతి లేకుండా పనులు చేయడం, యంత్రాల్లో పని చేయడం వల్ల ఆరోగ్యం దెబ్బతింటుంది. మంచి నిద్ర ఖచ్చితంగా అవసరం. అలాంటి సమయంలో సరిగ్గా నిద్రలేకపోతే అనేక అనారోగ్య సమస్యలు దరిచేరుతాయి. అంతేకాదు సమయానికి భోజనం చేయడం, సమయానికి నిద్రపోవడం అలవాటు చేసుకోవాలి. ఇలాంటివి తప్పకుండా పాటిస్తే ఒత్తిడి నుంచి జయించవచ్చు.

వ్యాయామం లేదా యోగా:

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9347445050,RNI APTEL/2012/45237..